# ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బి.ఎస్.ఎన్. ఎల్. (ఏయుఏబి)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ

**సర్క్యులర్ తేదీ 24.12.2018**

ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్

జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి,

2018 డిసెంబర్ 26 నుండి 29 వరకు జిల్లా స్థాయిలో సంయుక్త సమావేశాలు నిర్వహించండి

ప్రియమైన కామ్రేడ్స్,

పే రివిజన్ , పెన్షన్ రివిజన్ , పెన్షన్ కంట్రిబ్యూషన్ , 4జి స్పెక్ట్రమ్ , 2వ పి ఆర్ సి లో వదిలి వేయబడిన సమస్యల పరిష్కారం- ఈ డిమాండ్స్ కోసం 3.12.2018 నుండి జరగాల్సిన నిరవధిక సమ్మె ఎందుకు వాయిదా వేయాల్సి వచ్చింది, 2.12.2018న డి ఓటి సెక్రెటరీతో మరియు 3.12.2018న మంత్రిగారితో జరిగిన చర్చలలో సాధించిన విజయాలేమిటి—ఈ విషయాలపై ఉద్యోగులలో వున్న సందేహాలను నివృత్తి చేసేందుకు, తదుపరి పోరాటానికి సంసిద్ధం చేసేందుకు 26.12.2018 నుండి 29.12.2018 వరకు అన్ని జిల్లాలలో ఏయూఎబి యూనియన్ల , అసోసియేషన్ల సమైక్య జనరల్ బాడీ సమావేశాలు జరిపి వివరించాలని ఆల్ ఇండియా ఏయూఎబి పిలుపునిచ్చింది. ఈ సమావేశాలలో వివరించేందుకు ఒక సర్క్యులర్ ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ తెలుగు అనువాదాన్ని దిగువన ఇస్తున్నాము. ఈ పిలుపుననుసరించి ఈ సంయుక్త జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని ఏ యు ఏ బి యూనియన్ల, అసోసియేషన్ల జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

| | | |
|---|---|---|
| పి.అశోకబాబు | సిహెచ్.చంద్రశేఖర రావు | జె.ఉమామహేశ్వరరావు |
| సిఎస్, బి ఎస్ ఎన్ ఎల్ ఈ యు | సిఎస్, ఎన్ ఎఫ్ టి ఈ | సి ఎస్, ఎస్ ఎన్ ఈ ఏ |
| ఏ.కోటేశ్వరరావు | డి.వేణుగోపాలరావు | పి.కోటేశ్వరరావు |
| సిఎస్, ఏఐబీడీపీఏ | సిఎస్, ఏఐజీఈటిఒఏ | సిఎస్, బిఎస్ఎన్ఎల్ ఏటిఏం |

# **ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బి.ఎస్.ఎస్. ఎల్. (ఏయుఏబి)**

**సర్క్యులర్ నం. యుఏ/2018/54 తేదీ 13-12-2018**

ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్

సర్కిల్ కార్యదర్శులు & జిల్లా కార్యదర్శులకు

2018 డిసెంబర్ 26 నుండి 29 వరకు సంయుక్త సమావేశాలు నిర్వహించండి

ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్ **(ఏయుఏబి),** 03-12-2018 నుండి జరపతలపెట్టిన నిరవధిక సమ్మె కు సంసిద్ధం చేసిన వారందరకీ ముందుగా ధన్యవాదాలు. మన డిమాండ్ల పై **ఏయుఏబి** ఇంత భారీ ఎత్తున సమ్మెసన్నాహాలు చేసి నందున, విస్తృత ప్రచారం ద్వారా మీడియా నుండి లభించిన మద్దతువలన, 03-12-2018 న కమ్యునికేషన్స్ సహాయమంత్రిగారు **ఏయుఏబి నాయకులను చర్చలకు పిలిచారు.** మన డిమాండ్లలో కొన్ని ముఖ్యమయిన వాటిని పరిష్కరించారు.

11-12-2018న న్యూ డిల్లీలో ఏ యుఏబి సమేవేశం జరిగింది. అన్ని సర్కి ల్సులో జి ల్లా స్థాయిలో 2018 డిసెంబర్ 26నుండి 29 లోగా జాయింట్ జనరల్ బాడీ సమావేశాలు జరపాలని పిలుపునిచ్చింది. 03-12-2018న కమ్యునికేషన్స్ సహాయమంత్రిగారు మరియు ఏయుఏబి నాయకుల మధ్య జరిగిన చర్చల వివరాలు, మన డిమాండ్ల పరిష్కారం ఏ మేరకు వచ్చిందీ ఈ సమావేశాలలో వివరించాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశాలలో వివరించేందుకు వీలుగా ఏయూఎబి తరఫున ఈ క్రింది ప్రకటన జారీ చేస్తున్నాము:

15-11-2018 న టెలికాం కార్యదర్శికి , సి.ఎం.డి BSNL గారికి నిరవధిక సమ్మె నోటీస్ సమర్పించాము. దేశ వ్యాపితముగా సమ్మెకి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అతి తక్కువ సమయం లోనే సర్కిల్ స్థాయి సభలు జరిగాయి. ప్రారంభం లో DoT కానీ కమ్యూనికేషన్స్ మంత్రి గారు కానీ **ఏయుఏబి నాయకులను చర్చలకు పిలిచే ఉద్దేశ్యం తో లేరు. కానీ ఈ సమావేశాలకు పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరవటం , దీనికి మీడియా మద్దతు** ఊపందుకోవడంతో ప్రభుత్వానికి వేడి పుట్టింది. ఆదివారం 02-12-2018న టెలికం కార్యదర్శి శ్రీమతి అరుణ సుందర రాజన్, **ఏయుఏబి నాయకులను చర్చలకు పిలిచారు. డాట్ మరియు బి ఎస్ ఎస్ ఎల్ సీనియర్ అధికారులు సమక్షం లో నాలుగు గంటల పాటు ఈ చర్చలు జరిగాయి. దీనినిబట్టి ప్రభుత్వం ఎంత సీరియస్ గా తీసుకుందో తెలుస్తున్నది. మన సమ్మె నోటీస్ అనంతరం గత రెండు వారాలనుండి, మన డిమాండ్ల పైన సానుకూలంగా స్పందించుతూ, ప్రతి డిమాండ్ పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్న చొరవ గురించి డి ఓ టి సెక్రెటరీ గారు వివరించారు. మంత్రి గారు రాజస్తాన్ ఎన్నికల క్యాంపెయిన్ లో ఉన్నందున ఈరోజు( 02-12-2018) రాత్రి 08 గంటలకు ఢిల్లీకి తిరిగివస్తారని, రేపు ( 03-12-2018) ఉదయం 10.00 గంటలకు ఏయూఎబి తో చర్చలు జరుపుతారని , సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి గారు సిద్ధం గా వున్నారని , కాబట్టి నిరవధిక సమ్మె వాయిదా వేయమని చెప్పారు.**

ఈ పరిస్థితి లో నిరవధిక సమ్మె కొనసాగించడం పైన ఏయుఏబి నాయకు లు కీలక నిర్ణయం తీసుకోవా ల్సి వచ్చింది. అర్ధరాత్రి 03-12-2018 నుండి నిరవధిక సమ్మె ప్రారంభం కావాలిసింది. అదే సమయంలో కమ్యూనికేషన్స్ సహాయమంత్రి గారు అదే రోజు ఉదయం 10.00 గంటలకు ఏయుఏబి నాయకులను చర్చలకు పిలిచారు. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరగాలంటే నిరవధిక సమ్మెను ఒక వారం రోజుల పాటు వాయిదా వేసుకోవడమే మంచిదని ఏయుఏబి నాయకులు భావించారు.

మంత్రి గారు మరుసటి రోజు కలుస్తానన్నంత మాత్రాన ఒక వారం పాటు సమ్మె ను వాయిదా వేసుకోవడం ఎందుకని కొంత మంది మిత్రులు వాదిస్తున్నారు. మన మిత్రులకో విషయం స్పష్టం చేయాలి అదేమంటే –మన డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు ఒక భాగం . మరో ముఖ్యమైన భాగం చర్చలు. మన పోరాటాల లక్ష్యం ప్రభుత్వం లేదా మేనేజెమెంట్ పై వొత్తిడి తెచ్చి సంప్రదింపులకు రప్పించడం. ఒక సారి వొత్తిడి తెచ్చిన తరువాత మన డిమాండ్ల పరిష్కారం కోసం సంప్రదింపులు అనివార్యం అవుతాయి. దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున ప్రభుత్వం పైన వొత్తిడి తెచ్చిన తరువాత, సంప్రదింపులకు దిగివస్తారు. మనమూ సంప్రదింపులకు సిద్ధంగా ఉంటాము. మంత్రి గారు ఒక సారి చర్చలకు రమ్మని పిలిచిన తరువాత ముందు ఇచ్చిన నోటీస్ ప్రకారం మేము నిరవధిక సమ్మె లోకి వెళ్ళుతామని చెప్పడం సరికాదు.

ఒక వేళ మనం 03-12-2018 నుండి సమ్మె లోకి వెళ్లి 3/4 రోజుల పాటు సమ్మె చేసిన తరువాతైనా , మూడో వేతన సవరణ సమస్య పైన కేబినేట్ అనుమతి కోసం అ దే కమ్యునికేషన్ల మంత్రి గారితో పరిష్కరించు కోవాలిసిందే కదా . అందుకే, ఏయుఏబి ఏకగ్రీవంగా స మ్మెని వాయిదావేసుకోవాలనే నిర్ణయానికి వొచ్చింది. 03-12-2018న ఉదయం 10.00 గంటలకు జరగబోయే చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి మన సమ్మెని వాయి దావేసుకున్నామనే విషయం మరచిపోవద్దు.

పైన తెలిపిన అవగాహన తోనే, సమ్మెని ఒక వారం పాటు వాయిదా వేసుకున్నాం.మంత్రి గారితో చర్చలకు వెళ్ళాము. ఆ రోజు చర్చల్లో , కమ్యునికేషన్ల సహాయమంత్రి తో పాటు , డాట్ లో ఉన్నత స్థాయీ అధికారులు, CMD & డైరక్టర్ (హెచ్ ఆర్ ) లు హాజరయినారు. మన డిమాండ్ల పైన సీరియస్ చర్చలు జరిగినాయి. ఆ చర్చల్లో, BSNL కు 4G స్పెక్ట్రం కేటాయింపు , వాస్తవ మూల వేతనం పైన పెన్షన్ కాంట్రిబ్యూషన్, & రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ రివిజన్ అంశాలు పరిష్కార దిశకు చేరుకున్నాయి. వాటి వివరాలు :

1. <u>బి.ఎస్.ఎస్.ఎల్. కు 4G స్పెక్ట్రమ్ కేటాయించాలి :</u>

   బి.ఎస్.ఎస్.ఎల్. కు 4G స్పెక్ట్రమ్ కేటాయించాలని డాట్ అంతకుముందే కేబినేట్ నోట్ తయారుచేసింది , కానీ , మనం నిరవధిక సమ్మె నోటీస్ ఇచ్చిన తరువాత ఆయా మంత్రిత్వశాఖల సంప్రదింపుల కోసం పంపింది. 4G స్పెక్ట్రమ్ కేటాయింపు వేగవంతం చేయడానికి, ఆయా మంత్రిత్వశాఖల సంప్రదింపుల కోసం డాట్ అదనపు కార్యదర్శిని తాత్కాలికంగా పోస్ట్ చేస్తామని కమ్యూనికేషన్ సహాయ మంత్రి గారు హామీ ఇచ్చారు .అంతే గాక, ఈ

ప్రక్రియ అయిన వెంటనే ఆ తదుపరి జరుగు కేబినెట్ సమావేశానికి 4G స్పెక్ట్రమ్ కేటాయింపు ఆమోదం కోసం పంపిస్తామని అన్నారు.

2. <u>బి ఎస్ ఎస్ ఎల్ చెల్లించే పెన్షన్ కంట్రిబ్యూషన్ వాస్తవ మూల వేతనం పై చెల్లించాలి</u>

ఈ డిమాండ్ కు అనుకూలముగా సిఫార్సు చేసి డాట్ అంతకుముందే ఆర్థిక మంత్రి అనుమతి కోసం పంపిందని కమ్యూనికేషన్ మంత్రిగారు చెప్పారు . ఆర్థిక మంత్రి త్వ శాఖ నుండి సానుకూల సమాధానం రాగానే సమస్య పరిష్కారం అవుతుంది.

3. <u>రిటైర్డ్ బి.ఎస్.ఎస్.ఎల్ ఉద్యోగులకు 01-01-2017 నుండి పెన్షన్ రివిజన్ అమలుచేయాలి:</u>

సర్వీసులో ఉన్న ఉద్యోగుల వేతన సవరణ తో రిటైరయిన వారి పెన్షన్ సవరణ కు వున్న సంబంధాన్ని తొలగించేందుకు డాట్ అంగీకరించింది. ఏయు ఏబి తీసుకున్న స్పష్టమైన వైఖరి ప్రకారం బి.ఎస్.ఎస్.ఎల్ ఆర్థిక స్థితితో , పే రివిజన్ తో పెన్షన్ రివిజన్ కు సంబంధం లేదు. ఎట్టకేలకు ఈ డిమాండ్ ను డాట్ (డి ఓ టి) అంగీకరించింది. ఇది ఒక ముఖ్యమయిన ముందడుగు. 15 శాతం ఫిట్మెంట్ బెనిఫిట్ తో వేతన సవరణ చేయాలని మనము చేస్తున్న డిమాండ్ ను ఇది బలపరుస్తున్నది. వాస్తవంగా ఏయుఏబి 15-11-2018 న సమ్మె నోటిస్ ఇచ్చిన తరువాతనే డాట్ మన డిమాండ్ల పరిష్కారం కోసం చర్యలు తీసుకోటం తీవ్రతరం చేసింది. ఇది మన ఘన విజయం. బిఎస్ ఎస్ఎల్ ఆర్థిక పునరుద్ధరణకు మనము సాధించిన ఈ ఘనా విజయాలు ఉపయోగపడతాయి. ఈ విజయాలను మనము బలపరచుకోవాలి. దీని అర్థం ఏమిటంటే 4జి స్పెక్ట్రమ్ కు కేబినెట్ ఆమోదం , బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ డిమాండ్ ను ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదించటం –ఈ రెండు త్వరగా జరగటం అవసరం అని. ఈ డిమాండ్సుకు మన పోరాటం వలన డి ఓ టి లో సానుకూలత సాధించాము. ఇతర మంత్రిత్వ శాఖల ఆమోదానికి వీటిని ఇప్పటికే పంపించటం జరిగినది. ఈ విషయం లో డిఓటి సెక్రెటరీ మరియు మంత్రి గారి పాత్ర కీలకమయినది.

ఇదే విధముగా , మొట్టమొదటి సారిగా మంత్రి గారు పెన్షన్ రివిజన్ ను పే రివిజన్ తో ముడి పెట్టకుండా వుండేందుకు అంగీకరించారు.

4. <u>01-01-2017 నుండి మూడో వేతన సవరణ అమలుచేయాలి.</u>

మూడో వేతన సవరణ గురించి అంతిమంగా ఒక నిర్ణయానికి రాలేదు , కానీ , ఒక ముఖ్యమైన మెరుగుదల వుంది. బిఎస్ఎస్ఎల్ ఉద్యోగులకు వేతన సవరణ సాధ్యం కాదనే వైఖరితో ఇప్పటివరకూ డిఓటి వున్నది. కానీ సమ్మె కోసం మనము ముమ్మరముగా చేసిన ఏర్పాట్లు చూసిన తరువాత ఈ వ్యతిరేక వైఖరిని డి ఓ టి విరమించాల్సి వచ్చింది. వేతన సవరణ డిమాండ్ ను పరిశీలించేందుకు తాము అనుకూలముగా వున్నామని , కానీ 15 శాతం ఫిట్మెంట్ సాధ్యం కాదని 3.12.2018న జరిగిన చర్చలలో డి ఓ టి సెక్రెటరీ మరియు మంత్రి గారు అన్నారు. వీరి వాదనలు ఈ క్రింది విధముగా వున్నాయి:

అ)15% ఫిట్ మెంట్ ఒప్పుకుంటే bsnl జీతాలు చెల్లించలేదు

**ఆ )4 జి స్పెక్ట్రమ్ ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా భావించి దాని ఆధారముగా ఆదాయం పెరుగుతుందని , కాబట్టి వేతన సవరణ చేయవచ్చునని బి ఎస్ ఎస్ ఎల్ సమర్పించిన లెక్కలను డి ఓ టి అంగీకరించటం లేదు. (కాబట్టి 4జి స్పెక్ట్రమ్ కేటాయింపుకు కేబినెట్ ఆమోదించిన తరువాతనే ఈ లెక్కలను డి ఓ టి పరిశీలించగలదు.)**

**ఇ )4G కేటాయింపు , మూడో వేతన సవరణ రెండు ప్రతిపాదనలను ఒకే సారి పంపిస్తే కేబినెట్ ఈ రెండింటినీ తిరస్కరించవచ్చు.**

**ఈ )మూడో వేతన సవరణ ను కేబినెట్ తో ఆమోదింపజేసేందుకు అందుకు అదనముగా అవసరమయ్యే ఆదాయం వనరులను చూపించాల్సిన అవసరం వున్నది.**

**ఉ) ఈ లోగా నాన్ –ఎక్జిక్యూటివ్ వేతన సవరణ సంప్రదింపులు పూర్తి కావాలి. ఆ తరువాతనే వేతన సవరణ ఆమోదం తేలికగా అవుతుంది.**

5. <u>రెండో వేతన సవరణ సమయంలో అపరిష్కృత సమస్యల పైన :</u>

**బి ఎస్ ఎస్ ఎల్ లో డైరెక్టుగా రిక్రూట్ అయిన ఉద్యోగులకు 30 శాతం సూపర్ యాన్యువేషన్ బెనిఫిట్సు విషయం లో 30-11-2018 న ఏయుఏబి నాయకులకు, బి.ఎస్.ఎస్.ఎల్ CMD గారి తో జరిగిన సమావేశంలో మార్చ్ 2019 నాటికి ఇంకో 3%, మిగిలిన 4% ఆపైన వచ్చే ఆర్థిక సంవత్సరం లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు . ఇది ఏయుఏబి ఘన విజయం.**

***మన డిమాండ్ల పరిష్కారం విషయం లో పురోగతి ఏ మేరకు జరుగుతున్న ది పర్యవేక్షించేందుకు డాట్ లో సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం కోసం డాట్ , మంత్రిగారు ఒప్పుకున్నా రు. ఇది డాట్ మరియు మంత్రి గారి వైఖరిని మార్చటం లో మనం సాధించిన మరో మౌలికమైన విజయం.*** దీనివలన **ఏయుఏబి నాయకులు** డాట్ అధికారు లు తరచుగా సమావేశమై డిమాండ్స్ పరిష్కారం విషయం లో పురోగతిని పర్యవేక్షించే అవకాశం వుంది.

మంత్రిగారితో ఈ చర్చలు జరిగిన అనంతరం సమ్మెను కొనసాగించడమా?, వాయిదావేయడమా ?అన్న ప్రశ్న వచ్చింది. కూలంకషంగా చర్చించిన తరువాత , కనీసం 45 రోజులపాటు సమ్మెను వాయిదావే యాలని ఏయూఎబి నిర్ణయించింది. సమ్మె వాయిదా వేసుకోవాలన్న నిర్ణయం వలన డాట్ తో స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవచ్చుననే అభిప్రాయానికొచ్చింది. దీనివలన బి.ఎస్.ఎన్.ఎల్. కు 4G స్పెక్ట్రమ్ కేటాయింపు , మూలవేతనం పైన పెన్షన్ కాంట్రిబ్యూషన్ చెల్లించడం లాంటి హామీ లు అమలు చేయించుకోవాలి. ఈ రెం దు ప్రధాన సమస్యలు పరిష్కారం అయితేనే సవరించబడిన స్కేళ్ళ పైన జీతాలు చెల్లించెందుకు వీలవుతుంది. లేని పక్షంలో, మూడో వేతన సవరణ పరిష్కరించాలనడం అర్థం లేనిది. ఎందుకంటే అటువంటి స్థితిలో పెరిగిన వేతనాలు చెల్లించటానికి కంపెనీ వద్ద డబ్బులుండవు గనుక.

పైన తెల్పిన పరిస్థితుల్లో 03-12-2018 నుండి జరపతలపెట్టిన నిరవధిక సమ్మెను వాయిదావేసుకోవడం జరిగింది.సమ్మె ను విరమించలేదనే విషయాన్ని ఉద్యోగులందరూ గమనించాలని **ఏయుఏబి** కోరుతోంది. మూడో వేతన సవరణ కోసం డాట్ స్థాయిలో మరి కొంత చర్చించటం, ఆమోదింపజేయటం భావించాము. ఒక నిర్దిష్ట సమయములో మన ప్రయత్నాలు ఫలించక పోతే నిరవధిక సమ్మెకి వెళ్ళటానికి ఏ యు ఏ బి ఏ మాత్రమూ సంకోచించదు. కాబట్టి మన కామ్రేడ్స్ అందరూ పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరుతున్నాము. సర్కిల్ మరియు జిల్లా ఏయూఎబి లు అవసరమయిన సందర్భములో పోరాటానికి ఉద్యోగులు సంసిద్ధముగా వుండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

************